"మరోసారి ఆలోచించుకోండి. నేను కాన్పుకి మా పుట్టింటికి వెళితే మీరు బాగా కష్టపడాల్సి వస్తుంది. అందుకే మా చెల్లి పెళ్లి అవగానే ఇద్దరం కలసి ఇక్కడికి వచ్చేద్దాం" అంది జయంతి నా చేతికి బ్రీఫ్‌కేస్ అందిస్తూ.

కథ

"జయా! నా పనికి ఓ టైము పాడూ ఉండదు. రేపు డెలివరీ టైముకి నేను అందుబాటులో లేకపోతే ఎంత కష్టమవుతుందో ఆలోచించు. అక్కడంటే చాలామంది వున్నారు కాబట్టి ఏ బాధా వుండదు" అంటూ బయలుదేరాను.

జయ చెల్లెలు పెళ్లి అయిన దగ్గరనుంచి దాదాపు ఒక నెలకు డాక్టర్ డెలివరీ డేట్ ఇచ్చాడు. నేనేమో తన డెలివరీ వాళ్ల పుట్టింట్లోనే కానివ్వాలని, తనకేమో ఇక్కడే హైదరాబాద్‌లోనే కానిచ్చేద్దామని. అసలు జయ బాధ అంతా నా గురించే. తను ఇక్కడ లేకపోతే నాకు ఇక్కడ గడవదు అని తన వాదన. ఓ విధంగా తను అనేది నిజమే. కానీ ఇక్కడ సమయానికి సహాయం చేయడానికి ఎవ్వరూలేరు. అందుకే తను డెలివరీకి వాళ్ళ పుట్టిల్లు బొంబాయికే వెళ్లాలని అని పట్టుబడుతున్నాను.

★★★

ముందుగానే అనుకున్న ప్రకారం సాయంత్రం సినిమాకు బయలుదేరాం.

ఇంటర్వెల్‌లో ఇద్దరు హాలు నుండి బయటకు వచ్చి డ్రింక్స్ తీసుకుని బయలుదేరబోతుండగా-

"మురళీ" అంటూ ఎవరో పిలిచారు నన్ను.

ఆ గొంతు ఎక్కడో విన్నట్లు అనిపించడంతో వెనక్కి తిరిగి చూసాను. నన్ను పిలిచిన వ్యక్తిని చూడగానే నాలో చెప్పలేనంత ఆనందం కలిగింది.

"హలో కావ్యగారూ!" అంటూ ఆమెవైపు నడిచాను. జయ నా వెనుకే రావడం గమనించి 'జయా! ఈమె కావ్య అని...నా ట్యూషన్‌మేట్' అన్నాను.

కావ్య జయను విష్ చేసి "మా ఆయన పేరు మాధవ్. సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పని చేస్తున్నారు" అంటూ తన భర్తను నాకు పరిచయం చేసింది.

అతనిని చూడగానే నాకు అసూయ కలిగింది. కానీ నా చదువు నేర్పిన సంస్కారం అడ్డుపడి అతని చేతికి నా చేతిని అందించేలా చేసింది.

సినిమా మొదలవడంతో అందరం లోపలికెళ్లి సినిమా చూడడంలో మునిగిపోయాం. సినిమా ముగించుకుని వస్తున్నప్పుడు కావ్య తన విజిటింగ్ కార్డ్ ఇస్తూ రేపు తమ ఇంటికి రమ్మని ఆహ్వానించింది.

"సారీ అండీ. నేను రేపు మా పుట్టింటికి వెళ్తున్నాను. డెలివరీ అయిన తరువాత కొద్దిరోజులు అక్కడేవుండి ఆ తరువాత ఇక్కడకు వస్తాను" అంది జయ.

"పోనీ మీరైనా రండి. నేను ఎల్లుండి స్టేట్స్ వెళ్తున్నాను. అక్కడ కొన్ని బిజినెస్ డీల్స్ చేయాల్సి వుంది. దాని గురించి కొన్ని టాక్స్ కాంప్లికేషన్స్ ఉన్నాయి. ఇందాక కావ్య మీరు ఓ సక్సెస్‌ఫుల్ సిఏ అని చెప్పింది. మీకు అభ్యంతరం లేకపోతే వాటి గురించి మనం మాట్లాడుకోవచ్చు" నాతో అన్నాడు మాధవ్.

నేను రేపు సాయంత్రం వస్తానన్నాను.

కావ్య, జయకు జాగ్రత్తగా వుండమని చెప్పి బయలుదేరి వెళ్లిపోయింది.

మేము హోటల్‌లో భోజనం ముగించుకుని ఇంటికి చేరుకున్నాం. పడుకునే వరకూ జయ కావ్య గురించి తనతో నాకున్న పరిచయం గురించి అడగలేదు. తనకి నామీద అంతగా నమ్మకం!

★★★

రైల్లో లగేజీ అంతా సర్ది ఎదురెదురు సీట్లలో కూర్చున్నాం. జయ మౌనంగా కూర్చుని వుంది. తనకు నన్ను విడిచి వెళ్లాలంటే బాధగా వుందని తెలుసు. అందుకే తన మనసును మళ్లిద్దామని-

# మగాడు

'రేపు ఉదయం నేనే నీకు ఫోన్ చేస్తాను. దారిలో జాగ్రత్త. పెళ్లి పనుల్లో హడావుడిగా తిరగకు" అన్నాను.

జయ మాట్లాడకుండానే తలూపింది.

సమయం కావడంతో నేను రైలులోంచి కిందకి దిగాను. ఏ క్షణంలోనైనా వర్షించడానికి రెడీగా వున్నాయి జయ కళ్ళు. నేను తనవైపు చూడలేక చూపు మరల్చాను.

హుస్సేన్‌సాగర్ ఎక్స్‌ప్రెస్ నెమ్మదిగా బయలుదేరింది. ట్రైన్ కనుమరుగయ్యేంత వరకూ జయ చేతులు ఊపుతూనే వుంది. భారంగా ఊపిరి పీలుస్తూ రైల్వేస్టేషన్ నుండి బయలుదేరాను.

మా క్లయింట్లలో ఒకాయనకు ఇన్‌కమ్‌టాక్స్ సమస్యలు రావడంతో నేనూ జయతో బయలుదేరి వెళ్లలేకపోయాను.

తను ఆధునిక దుస్తులు వేసుకునేదేగానీ తన అందానికి కృత్రిమ మెరుగులు అద్దేదికాదు. అందరితో స్నేహంగా వుంటూనే ప్రతి వ్యక్తినీ లిమిట్స్‌లో ఉంచేది. మంచి ధనవంతుల కుటుంబం నుంచి వచ్చినా డబ్బు తెచ్చే దురహంకారం ఆమెలో మచ్చుక్కైనా కనబడేదికాదు. ఒక్క మాటలో చెప్పాలంటే నాలాంటి మధ్య తరగతి మగాడు కోరుకునే ఐడియల్ లైఫ్.

కనీసం పెళ్లికైనా వెళ్తానో లేదో? ఆలోచిస్తూ ఇంటికి చేరాను.

ఆదివారం కావడంతో మంచం మీదకు చేరి నిద్రకు ఉపక్రమించాను. నెమ్మదిగా నా ఆలోచనల్లోకి ప్రవేశించింది కావ్య.

★★★

"కావ్య!"

ఆ పేరు వింటేనే మా వాళ్ళంతా ఒకలాగా అయిపోయేవాళ్ళు.

ఇది దాదాపు 10 సంవత్సరాల క్రితం మాట!

కావ్య మా ట్యూషన్ అబ్బాయిల దృష్టిలో ఓ కావ్య నాయిక. ఓ మెరుపుతీగ. భగవంతుడు తదేకమైన శ్రద్ధ కనబరచి సృష్టించిన అప్సరస. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో!

తన దృష్టిని ఆకర్షించాలని మావాళ్ళు చేయని ప్రయత్నంలేదు. నిజం చెప్పాలంటే ఆమెను ఆరాధించేవాళ్లల్లో నేనూ ఒకడ్ని. కానీ ఆమెపట్ల నా అభిప్రాయాలను మిగతావారిలా వ్యక్తపరిచేవాడ్ని కాదు. నిశ్శబ్ద ప్రేమికుడి టైపు! మా ఇద్దరి అంతస్థుల మధ్య వ్యత్యాసం. నేను పెరిగిన మధ్య తరగతి వాతావరణం, దానికితోడు ఆ రోజుల్లో నాకున్న ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ ఇలా అన్నీ కలసి నన్ను ఆమెతో స్నేహంగా ఉండేలా చేయలేకపోయాయి.

తను ఆధునిక దుస్తులు వేసుకునేదేగానీ తన అందానికి కృత్రిమ మెరుగులు అద్దేదికాదు. అందరితో స్నేహంగా వుంటూనే ప్రతి వ్యక్తినీ లిమిట్స్‌లో ఉంచేది. మంచి ధనవంతుల కుటుంబం నుంచి వచ్చినా డబ్బు తెచ్చే దురహంకారం ఆమెలో మచ్చుక్కైనా కనబడేదికాదు. ఒక్క మాటలో చెప్పాలంటే నాలాంటి మధ్య తరగతి మగాడు కోరుకునే ఐడియల్ లైఫ్.

ఓరోజు మా ట్యూషన్ మాస్టారు పనిమీద బయటకు వెళ్లడంతో అబ్బాయిలంతా మాట్లాడుతూ కూర్చున్నాం. కావ్య మావైపు నడిచి రావడం చూసి అందరూ ఎలర్ట్ అయిపోయారు. తను చేతిలో గులాబీలతో మావైపు రావడం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది.

"నా దగ్గర 32 గులాబీలు వున్నాయి. మన ట్యూషన్లో మేల్ స్ట్రెంగ్త్ 33. ఒక్కొక్కరికీ ఒక్కొక్క గులాబీ చొప్పున ఇస్తూ వస్తే ఆ మిగిలిన ఆ ఒక్క వ్యక్తే నా ఫ్రెండ్. అదే బాయ్‌ఫ్రెండ్. మీలో కొంతమందిని చూస్తే నాకు జాలి వేస్తుంది. ఎనీవే వుయ్ షల్ కంటిన్యూ టు బి ఫ్రెండ్స్" అంది నవ్వుతూ.

"ఇదేమిటి కొత్త ట్రెండా? గులాబీలు ఇస్తే ప్రేమ పుట్టిందనడానికి మొదటి సాక్ష్యం. కానీ మీరేమిటిలా రివర్స్‌గేర్‌లో..." బాబీ అన్నాడు.

"అయితే మొదటి గులాబీ మీకే!" అంటూ వాడి చేతిలో గులాబీ పెట్టింది కావ్య. బాబిగాడి ముఖం మాడిపోయింది. తన నుంచి గులాబీలు అందుకున్నవారు పరీక్షల్లో ఫెయిలయినంత కంటే ఎక్కువగా బాధపడి పోతున్నారు. నాకూ టెన్షన్ పెరిగిపోతోంది. ఒకవేళ కావ్య నా చేతికీ గులాబీ అందిస్తే?

ఇంతలో "ఒరే అబ్బాయిలూ...ఎవరైనా ఇలా ఒక

మాయి రండి'' అంటూ మా టుషన్ మాస్టారి భార్య పిలవడంతో చురుగ్గా అక్కడినుండి కదిలాను. ఆమెకు సహాయం చేయడానికన్నా, నా ప్రేమ ఓటమి పొందుతుందేమోనన్న భయమే నన్ను అక్కడినుండి నిష్క్రమించేలా చేసింది.

కానీ ఆ తరువాత తెల్సింది ఆ రోజు అబ్బాయిలు 31 మందే వచ్చారని. దాంతో అందరిలో కావ్య ప్రేమిస్తోంది ఎవర్నో తెల్సుకోవాలన్న కోరిక పెరిగిపోయింది. ఆ మిగిలిన ఇద్దరిలో నేను ఒకడ్ని. మరొకడు ఆ రోజు ఆబ్సెంట్. నేనూ కొన్ని రోజులు నిద్ర లేకుండా గడిపాను. కానీ అంతలోనే ఫైనల్ పరీక్షలు రావడం, వాటికి ప్రిపేర్ అవ్వడంలో అందరూ నిమగ్నమవడంతో ఆ విషయాన్ని మర్చిపోయారు.

పరీక్షల చివరిరోజున మా మాస్టారు తనింట్లో ఓ చిన్న టీ పార్టీ ఎనౌన్స్ చేసారు. కానీ పరీక్షలు ముగిసిన మర్నాడే మా అక్క పెళ్లి ఉండడంతో విజయవాడ వదిలి వెళ్లక తప్పింది కాదు. ఆ విధంగా కావ్యను చివరిగా కలిసే ఛాన్స్ మిస్సయ్యాను.

అంతే! ఆ తరువాత విజయవాడలో రూమ్ ఖాళీచేసి మద్రాస్‌లో సిఏ చదవడం మొదలుపెట్టాను. ఈ కాలక్రమంలో కావ్యను పూర్తిగా మరచిపోయాను. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత నా ఎదురుగా కావ్య!

★★★

సాయంత్రం కొంత కష్టపడి కావ్య ఇంటికి చేరుకునేసరికి ఆరుగంటలైంది. తలుపు తీసిన కావ్యను చూసి ఒక్కణం పాటు నన్ను నేను మరచిపోయాను. కారణం ఈ పదేళ్లల్లో తనలో ఏ మార్పూలేదు. ఎంతైనా మాధవ్ అదృష్టవంతుడు.

''రండి మురళీగారూ!'' కావ్య గొంతు విన్పించడంతో ఈ లోకంలోకి వచ్చి తనతోపాటు ఇంట్లోకి నడిచాను. నేను వచ్చిన సంగతి తెల్సుకుని పై గదినుండి కిందకి వచ్చాడు మాధవ్.

వేడి వేడి పకోడీలను

తింటూ నేనూ మాధవ్ మంచి డిస్కషన్‌లో పడ్డాం. మాధవ్ తనకున్న సందేహాలన్నీ నా దగ్గర తీర్చేసుకున్నాడు. (అదీ ఫ్రీగా)


వాళ్లిద్దరి బలవంతం మీద భోజనం వాళ్లింట్లోనే కానిచ్చి ఇంటికి బయలుదేరాను.

★★★

ఓ వారంరోజులపాటు నేను రొటీన్‌లో పడిపోయాను. జయ ప్రతిరోజూ నాకు ఫోన్ చేస్తూనే వుంది. వీలయితే పెళ్లికి త్వరగా వచ్చేయమని కోరుతూనే వుంది.

సాయంత్రం పని త్వరగా అయిపోవడంతో ఆఫీసు నుండి బయలుదేరాను. స్కూటర్ స్టార్ట్‌చేసి బయలుదేరబోతుండగా కావ్య కనిపించింది. ఆమె ప్రక్కగా స్కూటర్‌ను ఆపి-

''హలో...ఆటో కోసం చూస్తున్నారా? రండి డ్రాప్ చేస్తాను'' అన్నాను.



''మీర్నా... మీకెందుకండీ శ్రమ. నేను ఆటోలో వెళ్లిపోతాను'' అంది.

''మరేం పర్లేదు రండి కూర్చోండి'' అనడంతో తను ఎక్కి కూర్చుంది. వాళ్ల ఇంటికి చేరుకునే వరకూ స్కూటర్‌ను జాగ్రత్తగా నడిపాను సడెన్‌బ్రేకులు వేయకుండా.

కావ్య కాఫీ తీసుకుని వెళ్దామనడంతో తనతోపాటు

రాజేంద్ర

ఇంట్లోకి అడుగుపెట్టాను. మాధవ్ ఇండియాలో లేడన్న విషయం గుర్తుకొచ్చి ఆమెతో ఒంటరిగా గడపాలన్న కోరిక మొదలైంది.

కాసేపటికి తను కాఫీ తీసుకురావడంతో కాఫీ తాగుతూ ఇద్దరం మా కాలేజీ కబుర్లలో పడిపోయాం.

మాటల మధ్యలో ''మీది అరేంజ్‌డ్ మ్యారేజా?'' కావ్య అడిగింది. గతకాలపు మధురమైన ఆలోచనల్లో వున్న నన్ను ఆ ప్రశ్న ఈలోకానికి తెచ్చి పడేసింది. వెంటనే సర్దుకుని ''అవుననీ కాదనీ చెప్పాలి. అంటే జయ మొదటిసారిగా నాకు మద్రాస్‌లో పరిచయం అయింది. మొదట నాకు ప్రపోజ్ చేసింది తనే. ఆ తరువాత మా ఇరువైపులవాళ్లు మా ప్రేమకు లొంగి రాక తప్పలేదు. ఓ విధంగా చెప్పాలంటే తను నన్ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. నేను పెళ్లి చేసుకుని తనను ప్రేమించడం మొదలెట్టాను!'' అన్నాను నవ్వుతూ.

తను నవ్విందనేగానీ ఆ నవ్వులో లీలగా ఓ బాధ కన్పించింది నాకు. కాసేపటికి ''ఇక వస్తానండీ'' అంటూ లేచాను.

''మురళీగారూ! ప్రేమించడం వేరు, మన ప్రేమను ఎదుటివారికి తెలియజేసి వారి ప్రేమను పొందడం వేరు. ఆ విషయంలో జయంతిగారు చాలా లక్కీ. ఆమె మీకు ప్రపోజ్ చేసి వుండకపోతే ఈ రోజు మీరు ఆమెను...'' ఆగిపోయింది కావ్య.

తను మళ్లీ ఈ టాపిక్ తీసుకురావడం నన్ను ఆశ్చర్యపరిచింది.

''నేను కాలేజీ రోజుల్లో ఓ వ్యక్తిని పీకలలోతుదాకా ప్రేమించాను. కానీ అతన్ని కలిసి నేను ప్రేమిస్తున్నానని చెప్పే ధైర్యం, అవకాశం రెండూ నాకు లేకపోయాయి'' అంది కావ్య.

''మీరు ప్రేమలో పడ్డారని మాకందరికీ తెలుసు. ఓ రోజు మీరు గులాబీలు తెచ్చారు గుర్తుందా? కానీ మీరు ప్రేమించిన వ్యక్తి ఎవరో మాకు తెలియలేదు. పోనీ ఇప్పుడైనా చెప్తారా?'' అడిగాను.

''ఇప్పుడు అతనెవరో చెప్పి ప్రయోజనంలేదు మురళీగారు. ఆయన వేరొకరితో సుఖంగా ఉన్నారు. నా ఫ్రెండ్ ఉష సలహామీద అతనికి దాదాపు ఓ పాతిక లవ్‌లెటర్స్ కూడా రాసాను. ఫలితం లేకపోయేసరికి ఫలానా డ్రెస్ వేసుకుని వస్తే నేనెవరో మీకు తెలుస్తుందని కూడా రాసాను. కానీ దానికీ ప్రతిస్పందన దొరకలేదు. ఇందాక మీరన్నట్లు గులాబీలతో నేను ప్రేమించిన వ్యక్తికి నా ప్రేమను తెలియజేద్దామనుకున్నా. కానీ అదీ నెరవేరలేదు'' అంటూ కావ్య గోడవైపు తిరిగి నుంచుంది.

నా మెదడు మళ్లీ పదేళ్ళ క్రితంనాటి సంఘటనలను గుర్తుకు తెస్తోంది. నేను విజయవాడలో రూమ్‌లో వుండే

వాడ్ని. కొద్దిరోజులపాటు అదేపనిగా న్ని లవ్‌లెటర్స్ వచ్చేవి. వాటిలో ఎందులోనూ రాసిన వా పేరు లేకపోగా ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ ప్రేమ వ ధుర్యాన్ని తెలిపే కవితలు మాత్రం వుండేవి. కానీ నేను కా ను ప్రేమిస్తుండే వాడ్ని. దాంతో ఆ ఉత్తరాలన్నిటినీ పోస్టువ న్ నుండి అందుకుని చింపివేసేవాడ్ని. అవి రాసిం కావ్యేనేమో? ఛ...అయ్యుండదు. తను పెద్దింటి అమ యి. పైగా నేనా రోజుల్లోపెద్ద ఇంట్రావర్ట్‌ని. ఆడపిల్లలు జ వల్‌గా మాటకారి అయిన మగవాళ్లను ఇష్టపడతారు. కానీ ళ ఆ ఉత్తరాలు రాసింది కావ్య అయితే?

అసలు కావ్యను ఆ ఉత్తరాలను త రాసిందేమోనని అడిగేస్తే...వాటిని రాసింది తనేనని కావ్య ంటే వినాలని నా మనసు ఉవ్విళ్ళూరుతోంది.తను అలా చె డం వలన నాకు ఒరిగేదేమిటి అన్న విషయాన్ని ఎనలైజ్ చే సుకుండానే-

''మీరు రాసింది...'' అంటూ ఆగిపో యాను.

కావ్య మెల్లగా నావైపు తిరిగింది. కన్నీ తో నిండిన ఆమె కళ్ళు చెప్పకనే చెబుతున్నాయి. ఆమె ప్రే ంచింది నన్నేనని. ఒక్కసారిగా నన్ను ఉత్సాహం ఆవహించిం . నాకు తెలియకుండానే మళ్ళీ కావ్యమీద కోరిక మొదలై ది. నేనూ తనను ప్రేమించానన్న విషయం తనకు చెప్తే ి పరిణామాలు ఎలా వుంటాయి? ఒకరిని ప్రేమించి మ కరిని పెళ్ళాడట మంటే అందులో వున్న బాధ, కష్టాలు మించిన వాళ్ళకే తెలుస్తాయి. నేనూ, కావ్య ఒకరినొకరు తెలియకుండానే ప్రేమించుకున్నాం. జీవితంలో రాజీపడి మరొకరిని పెళ్ళాడాము. కావ్య ప్రస్తుత పరిస్థితి చూస్తే తను మాధవ్‌తో ఏమంత సుఖంగా లేదనిపిస్తోంది. తనకు ప్రేమ గురించి చెప్పడానికి ఇదే మంచి అవకాశం. తను ప్రేమను అంగీకరించి నాతో ఏకమైతే చాలు ఇక ఈ జీవిత కి ఇంకేమీ అక్కర్లేదు. కావ్యను దగ్గరకు తీసుకుని తన క ళ్ళు తుడవాలని ఆమెవైపు నడిచాను.

ఇంతలో ''కావ్యా'' అంటూ ఎవరో ఒకావిడ లోపలికి ప్రవేశించింది. కావ్య వెంటనే కళ్ళు తుడ ుకుని ఆమెవైపు తిరిగి ''మీరా పార్వతమ్మగారూ...రండి'' అంటూ ఆమెను ఆహ్వానించింది.

ఆవిడ లోపలకు వస్తూనే నావైపు ఒకిం అనుమానంగా చూసింది.

''ఈయన పేరు మురళి. మా ఆ నకు వరుసకు కజిన్ అవుతారు. ఆయన స్టేట్స్‌కు వెళ్లిం తెలీకపోవడంతో కలుద్దామని వచ్చారు'' అంది కావ్య.

కావ్య క్రీగంట నా కళ్లల్లోకి చూడ ంతో విషయం అర్థమై ''ఇక వస్తానండీ'' ంటూ బయలుదేరాను.

★★★

ఇంటికి చేరాను. నా మనసు బాగా తే కగా వుంది. ఏం చేయాలో తెలియడంలేదు. ంట చేసినా అది తినగలనన్న నమ్మకంలేదు. క ణం ఆకలిలేదు. నా ఆలోచనలనిండా కావ్యే ంది. అసలు ఆ పక్కింటి పార్వతమ్మ సమయాని రాక పోతే ఈ రాత్రి నా జీవితంలో మధు మైన రాత్రిగా మిగిలిపోయేది. ఆపైవాడు పార ఠమ్మ వంటి మనుష్యులను ఎందుకు సృష్టిస్తాడో? పార్వతమ్మతో పాటు దేవుడిమీద కూడా కోపం వచ్చింది.

కావ్యకు ఫోన్‌చేసి నా ప్రేమ గురించి చెప్పేస్తే? రేపు ఉదయందాకా ఆగలేను. అదీగాక ఫోన్‌లో చెప్తే తన ఫీలింగ్స్‌ను ప్రత్యక్షంగా చూసే అవకాశం ఉండదు. నాలో ఇంకా తను నా ప్రేమను అంగీకరించదేమోనన్న భయం ఓ మూల వుంది. తను నా ముందే నా ప్రేమను తిరస్కరిస్తే నేను భరించలేను.

వెంటనే డైరీ అందుకుని కావ్య నెంబరు కోసం వెదకడం మొదలుపెట్టాను.

కేపలత, కునాల్, కమల, కరణ్... వేగంగా పేర్లు చదువుతున్నాను. ఎందుకో చివరిపేరు చదవగానే అప్రయత్నంగా ఆగిపోయాను. కరణ్ జయంతి స్నేహితుడు. తను జయంతితో కలిసి ముంబాయిలో చదువుకున్నాడు. ఇప్పుడు అక్కడేవుండి ఎక్స్‌పోర్ట్ బిజినెస్ చేస్తున్నాడు. జయతో నా పెళ్ళయి ఇన్నిరోజులకీ ఫోన్‌చేసి మాట్లాడుతుంటాడు జయతో.

ఫోన్ మోగడంతో ''హలో'' అన్నాను.

''హలో...నేను కరణ్. మురళిగారేనా?''

నేను తన గురించే ఆలోచిస్తూ వుండడం అతను అదే సమయానికి ఫోన్ చేయడం కాకతాళీయమే అయినప్పటికీ నాకెందుకో విచిత్రంగా అనిపించింది.


ఓ రెండు నిముషాలు అవీ ఇవీ మాట్లాడుకున్న తరువాత ''కాస్త జయను పిలుస్తారా?'' అన్నాడు కరణ్.

''సారీ కరణ్! జయ ముంబాయికే వచ్చింది కదా. నీకు తెలుసనుకున్నాను'' అన్నాను.

''ఏమిటీ ముంబాయికి వచ్చిందా. అయితే రోజూ జయను కలవొచ్చు. మీకు తెలియనిదేముంది మా స్నేహం గురించి'' అంటూ నవ్వాడు.

పెళ్లికి నేనెప్పుడు వస్తోందో తెలుసుకుని ఫోన్ పెట్టేసాడు.

మళ్ళీ కావ్య నెంబర్ వెతుకుతూ కూర్చున్నాను. కానీ ''మీకు తెలియందేముంది మా స్నేహం గురించి' అన్న కరణ్ మాటలు పదేపదే గుర్తుకు వస్తున్నాయి. స్నేహం పేరుతో కొంపదీసి జయ, కరణ్‌లు...ఛ...జయ అలాంటిది కాదు. తను నా కోసం అన్నీ వదులుకుని వచ్చింది. అలాంటిది తను కరణ్‌తో ఎఫైర్ సాగించలేదు. జయ కరణ్‌ల గురించి ఈ విధంగా ఆలోచించడానికి కారణం కావ్య గురించి నాలో మళ్ళీ ఏర్పడుతున్న ఫీలింగ్స్ కారణమా?




జయను వదులుకోలేను. అలాగే కావ్య ప్రేమను అందుకుందామన్న ఆశ వుంది. కానీ ఎలా? నేను కోరుకుంటున్నట్టే జయ కూడా కరణ్‌తో...ఆ ఆలోచన భరించలేకపోయాను. జయ అటువంటి మనిషి కాదన్న విషయం నా హృదయం చెప్తున్నా నా మెదడు మాత్రం సంకోచంగానే వుంది. జయను వేరొకరితో పంచుకుందామన్న ఊహ కలవరపెట్టింది.

విచిత్రంగా కావ్య నా ఆలోచనల నుండి అదృశ్యమైపోయింది. జయ, కరణ్‌ల గురించి వివిధ కోణాలలో ఆలోచిస్తూ పడుకున్నాను.

★★★

ఉదయం నాలుగుగంటలకు మెలకువ వచ్చింది. ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టడంలేదు. ఒళ్ళంతా బరువుగా వుంది. లేచి వెళ్లి కిటికీ దగ్గర నుంచున్నాను. బయట వాతావరణం చల్లగా, హాయిగా వుంది. కానీ నా ఆలోచనల్లో జయ, కరణ్‌లే వున్నారు.

మా పెళ్ళయిన ఇన్నిరోజుల్లోనూ జయ, కరణ్‌లు కలపలేదు. ఇన్ని రోజుల తరువాత కలవడంతో వారి మధ్య కూడా ఎఫైర్ మొదలైతే? అసలు జయ నా కళ్లముందే వుంటే ఇటువంటి ఆలోచనలు రావేమో? జయను అనుమానించడం సరికాకపోవచ్చు. జయ, కరణ్‌తో కలవటమనేది హైపోథెటికల్ సిట్యుయేషన్ కావచ్చు. కానీ అలా జరగదన్న గ్యారెంటీ ఏమిటి?

ఆరున్నర అవుతోంది. నా ఆలోచనతో ఎప్పుడు సూర్యోదయమైందో గమనించనే లేదు. ఫోన్ అందుకుని జయ నెంబర్ డయల్ చేసాను.

జయ వాళ్ళ అమ్మగారు లైన్లోకి వచ్చి జయకోసం కేక పెట్టారు.

క్షణాల్లో జయ లైన్లోకి వచ్చి-

''ఏంటీ ఇంత ప్రొద్దునే చేశారు? అంతా బాగుందా?'' ఆత్రుతగా అడిగింది.

''ఆ! అంతా బాగానే వుంది. నీకొక సర్‌ప్రైజ్ న్యూస్. నేను ఈరోజే బయలుదేరి వస్తున్నాను. నా పనులను కొద్దిరోజులు వాయిదా వేసుకుని వస్తున్నాను. జయా...ఇంకో విషయం నీ డెలివరీ ఇక్కడే కానిచ్చేద్దాం. నీవిక్కడ లేకపోతే ఏదోలా వుంది. మీ అమ్మగారికి వీలుగా వుంటే ఆమెను మనతోపాటు తీసుకొద్దాం. లేదంటే మనమే ఏదోలా సర్దుకుందాం'' అన్నాను.

జయ వాళ్ల అమ్మానాన్నలతో కాసేపు మాట్లాడి ఫోన్ పెట్టేసాను.

జయతో నేను రావడానికిగల నిజమైన కారణం చెప్పకపోవడం నన్ను బాధపెట్టింది. ఇన్ని రోజులూ తనతో ఏనాడూ అబద్ధమాడలేదు. కానీ ఈరోజు...

చాలా రోజుల క్రితం ఎక్కడో చదివాను. పెళ్ళయిన మగాడు తాను పరస్త్రీలతో సంబంధం పెట్టుకున్నా నేరం చేస్తున్నట్లు ఫీలవ్వడు. కానీ అదే తన భార్య వేరే మగాడివైపు కన్నెత్తి చూస్తే మాత్రం భరించలేడు. నాలోనూ ఇటువంటి మేల్ థింకింగ్ ఉందేమో మరి! ★